ముస్లిం సోదరుల భారీ ర్యాలీ

విశ్వంభర, పరిగి: పహల్ గమ్ ఉగ్రదాడిని ఖండిస్తూ, దోషులను వెంటనే శిక్షించాలని కోరుతూ శుక్రవారం పరిగి పట్టణంలో ముస్లిం సోదరులు భారీగా ర్యాలీ నిర్వహించారు. మృతులకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ పరిగి పట్టణంలోని మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో మైనార్టీ ముస్లిం సోదరులు పరిగి పట్టణంలోని జామియా మస్జిద్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టెర్రరిస్టు లో భారతదేశంలోని అమాయకుల పైన దాడి చేయడం హేమమైన చర్య అన్నారు. అమాయకులైన టూరిస్ట్ లను కాల్చి చంపిన టెర్రరిస్ట్ లను విడిచి పెట్టవద్ద నీ భారత ప్రభుత్వం టెర్రరిస్టు పైన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సదర్ అబ్దుల్ మోయిజ్, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు మీర్ మహమూద్ అలీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్, మైనార్టీ సోదరులు రఫీ, మునీర్, సాజిద్, కరీం, అప్రోజ్, మౌలానా, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల దరఖాస్తుదారులలో అర్హులకే ప్రాధాన్యత ఇవ్వాలి

వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్ నాయకులు

విశ్వంభర, త్రిపురారం: త్రిపురారం మండలం లో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని శుక్రవారం మండల అభివృద్ధి అధికారి కూనిరెడ్డి విజయ కుమారికి బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న పేదలైనటువంటి లబ్ధిదారులకు , అర్హులైన వారికి మొదటి ప్రాధాన్యత ఇయ్యాలని అలాగే పార్టీలకు అతీతంగా అర్హులైన పేదవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని త్రిపురారం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ద్వారా కోరుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కామెర్ల జానయ్య, బైరం కృష్ణ, మజ్జిగపు వెంకట్రెడ్డి, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, కోటిరెడ్డి, నగిరి వెంకన్న, సయ్యద్, ఎన్ శ్రీనివాస్, దస్తగిరి, బైరం శ్రీను, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విరాహత్అలీ జన్మదిన వేడుకలు

విశ్వంభర, మహబూబాబాద్: కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవారి ఆలయం లో టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు, ఉద్యమసారధి విరాహత్అలీ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూజర్నలిస్ట్ ల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న, అవిశ్రాంతంగా పర్యటిస్తూ జర్నలిస్ట్ లకు ఏ సమయంలో నైనా ఏ ఆపద వచ్చిన, అవసరం వచ్చిన ప్రతీ సందర్భంలోనూ నేనున్నానని అంటూ భరోసాను, ధైర్యాన్ని ఇస్తూ ఉన్నటువంటి విరాహత్ అలీ నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురవి ఆలయం చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మగాని మధు, దాడులనియంత్రణకమిటీ జిల్లా కో-కన్వీనర్ బేతమళ్ళ సహదేవ్, కురవి మండల అధ్యక్షుడు గుంటి సురేష్, మండలనాయకులు రోషయ్య, నిలుగొండ రాజు, పిడమర్తి ఉపేందర్, నాగేశ్వరరావు, గణేష్, నవీన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు .

నల్ల బ్యాడ్జీలతో ముస్లిం లు నమాజ్

విశ్వంభర, ఇనుగుర్తి: కాశ్మీర్ పర్యాటకులపై పహల్గాం లో లష్కరే తోయిబా ఉగ్రవాదులు చేసిన దాడిని నిరసిస్తూ.. మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి మస్జీద్-ఎ- అక్స లో శుక్రవారం నమాజ్ చేశారు. ఈ సందర్భంగా ముస్లింలు మాట్లాడుతూ దాడిలో 26 మందిని బలిగొనడం దారుణమన్నారు.

మే డే పోస్టర్ ఆవిష్కరణ.

విశ్వంభర, సరూర్ నగర్: ఆర్కె పురం డివిజన్ యన్ టి ఆర్ నగర్ వ్యవసాయ మార్కెట్ లో మేడే పోస్టర్ ను యం గోపినాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు సిఐటియు సరూర్ నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లేపాక వీరయ్య, సిఐటియు నాయకులు కట్ట శ్రీనివాస్ లు మాట్లాడుతు కేంద్రం లో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అములు చేస్తున్నది అని అన్నారు. కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించ్చుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు ఉరితాళ్లు వంటి 4 లేబర్ కొడ్స్ తీసుకొవచ్చి అములు చేయటుకు పునుకుంటుంది అన్ని అన్నారు. ఈ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రదు చేయాలని హమాలీలకు వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అములు చేయాలని 50 సం లు పైబడిన హమాలీలకు నేలకు రూ. 9000 వేయాల రూపాయలు పెన్షన్ ఇవ్యాలన్ని అసంగటిత కార్మికిలందరికి సామాజిక భద్రత చట్టం తీసుకురావాలని అన్నారు.

పాకిస్తాన్ ఉగ్ర మూర్ఖుల పై సర్జికల్ స్ట్రైక్ జరగాలి

డాక్టర్ కందుల నాగరాజు పిలుపు

విశ్వంభర, మహబూబాబాద్: జిల్లా కేంద్రంలో భారత్ వికాస్ పరిషత్, నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక భగత్ సింగ్ సెంటర్ నుండి వివేకనంద సెంటర్ వరకు క్రోవ్వత్తులతో జోహార్లు అమరవీలకు నినాదాలు చేస్తూ భారీ సంఖ్యలో ర్యాలీ తీశారు. అంతేకాకుండా పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ, ఉగ్రదాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ సందర్భంగా కార్యక్రమం ని ఉద్దేశించి నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఈ ఉగ్ర దాడికి మన దేశంలో ఉన్న కొన్ని తీవ్రవాద ప్రేరేపిత శక్తులు పాకిస్తాన్ ఉగ్ర వాదులతో చేతులు కలిపి కాశ్మీర్ యొక్క పర్యాటక రంగాన్ని మరియు అస్తిత్వాన్ని దెబ్బతీయడానికి దాడులు చేయిస్తున్నారని, ఈ దాడి చేసిన వారిని మరియు ఈ దాడికి సహాయం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, పాకిస్తాన్ ఉగ్రమూకలపై సర్జికల్ స్ట్రైక్ చేయాలని యాత్రికులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు మీడియాకు తెలియజేశారు. అంతేగాకుండా విశ్రాంత సైనికుల సంక్షేమ సంగం ప్రధాన కార్యదర్శి కొమ్ము కేశవరావు మాట్లాడుతూ పహల్గాం అనేది వేరే దేశంలో లేదు మన దేశంలో ఒక అంతర్భాగమని భారతీయులందరూ ఐక్యంగా ఉండి ఈ దాడికి నిరసన తెలపాలంటు, విదేశీ వస్తువులను బహిష్కరించాలని కోరారు. పున్నమి చందు సఖీ మండలి సభ్యులు మాట్లాడుతూ సునీత పున్నం చంద్ మల్సాని దాడి లో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు .ఈ ర్యాలీలో నేతాజీ సేవాసమితి సభ్యులు లక్ష్మణ్,వివేక్, గంగాధర్, మైస రోహిత్, సామ శ్రీనివాస్, భవిరిశెట్టి శ్రీనివాస్, భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ బాధ్యులు నాగేందర్,ప్రభాకర్ రెడ్డి, జయ ప్రకాశ్ ,ఆవుల శ్రీనివాస్, విశ్వనాథం, పున్నం చంద్, భూపాల్ రెడ్డి,మరియు సఖి మండలి మహిళా మూర్తులు పద్మ, ఆర్తి , మంగ, జ్యోతి, రాజశ్రీ, కోమల్ , విష్ణుకాంత, మంజు సుమారు 70 మంది పాల్గొన్నారు .

రాజీవ్ యువ వికాసం పథకంలో ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

విశ్వంభర, హైదరాబాదు: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకంలో ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా, త్వరితగతిన నిర్వహించాలని జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించాడు. శుక్రవారం ఐ.డి.ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్‌లో రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రత్యేక డిసిసి బ్యాంకుల సమావేశం, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్.ఆర్.ఎస్ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6,000 కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఇప్పటి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల నుండి 25,500 దరఖాస్తులు అందాయని, వాటిలో 8000 దరఖాస్తులను సెక్టర్ల వారీగా పారదర్శకంగా స్క్రూటీని చేయాలన్నారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా అధికారులు ఆధార్, ఆదాయం, కుల దృవీకరణ పత్రాలతో పాటు అర్హత ప్రమాణాలను క్షుణ్ణంగా పాటించాలని సూచించారు. దరఖాస్తులను డౌన్ లోడ్ చేసి, కార్పొరేషన్ వారీగా, బ్యాంకులు శాఖల వారీగా వర్గీకరించి సోమవారంలోగా సంబంధిత బ్యాంకు మేనేజర్లకు సమర్పించాలని ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకు మేనేజర్లకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారంలోగా అర్హత నివేదికను అందజేయాలని ఆదేశించినారు. జిల్లా స్థాయిలో దరఖాస్తుల పరిశీలన 28 మే వరకు నిర్వహించాలన్నారు. మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశామని, ఈ కమిటీలు ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి అర్హత ఉన్నవారిని మాత్రమే ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతిపై మండలాల వారీగా సమీక్షించిన కలెక్టర్, ప్రతి మండలంలో గ్రౌండింగ్, బేస్‌మెంట్, మార్క్ అవుట్, రీ వెరిఫికేషన్,పూర్తి వివరాలు అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ఇండ్లలో 10 శాతం ఇండ్లకు బేస్‌మెంట్ పనులు ఒక వారం లోపే పూర్తయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల జాబితా తీసుకుని, అర్హతను పరిశీలించి, నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ఇండ్ల నిర్మాణాన్ని పంచాయతీ కార్యదర్శితో సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ దశలను బట్టి దశలవారీగా లబ్ధిదారులకు ప్రతి సోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 30 లోపు ఫీల్డ్ వెరిఫికేషన్‌ను పూర్తిచేసి,అర్హులైన వారినే తుది జాబితాలో ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ కొరకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు,ఇంచార్జ్ ఎల్డీయం శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం మలేరియా దినోత్సవ ర్యాలీ

విశ్వంభర, మహబూబాబాద్:ప్రపంచ మలేరియా దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పక్షాన నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ 2008 నుండి ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రజలలో మలేరియా నివారణ పైన అవగాహన కల్పించి వివిధ శాఖల సమన్వయంతో పునరంకితులై ప్రపంచవ్యాప్తంగా మలేరియాని నిర్మూలించాలన్నారు. భారతదేశంలో 2030 సంవత్సరం వరకు మలేరియాని నిర్మూలించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలంగాణ రాష్ట్రం మరియు మహబూబాబాద్ జిల్లాలో మలేరియా వ్యాధిని తగ్గించడంలో గణనీయమైన ప్రగతిని సాధించిందనీ తెలిపారు. 2030 నాటికి భారత దేశంలో మలేరియా పూర్తిగా నిర్మూలనకై నిబద్ధతగా పని చేస్తున్నామని పేర్కొన్నారు.దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు, దోమల ద్వారా మలేరియా, ఫైలేరియాసిస్, డెంగీ, మెదడువాపు, చికును గున్యా, జికా లాంటి వ్యాధులు వ్యాపిస్తాయనీ మన ఇల్లు మరియు పరిసరాలలో సాధారణంగా అనాఫిలస్, క్యూలెక్స్ ఈడిస్, మాన్సోనియా దోమలు పెరుగుతాయనీ అన్నారు.జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దోమల నివారణకు సహకరించి, దోమల బారినుండి కాపాడుకోవటమే కాక దోమల వలన వ్యాపించు వ్యాధుల నుండి తప్పించుకోవాలని ఇంటిలో గాని, ఇంటి ఆవరణలోగాని నీళ్ళ కుండీలు, బావుల మీద దోమలు గుడ్లు పెట్టకుండా మూతలు పెట్టాలనీ కనీసం వారానికొకసారి నీరు నిలువ చేసే పాత్రలను ఖాళీ చేయాలనీ, డ్రైడే ను పాటించాలనీ ఇంటి ఆవరణలో నీటి గుంటలు లేకుండా చూడాలన్నారు. ఇంటిపై ఉన్న ఓవర్హెడ్ ట్యాంకుల పైన దోమలు గ్రుడ్లు పెట్టకుండా మూతలు పెట్టాలనీ, సెప్టిక్ ట్యాంక్ గొట్టం, గ్యాస్ సైడ్లైన్ పైన పలుచని బట్ట చుట్టాలి. దీనివలన దోమల నివారణ జరుగుతుందనీ పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సబ్ సెంటర్ లలో, ఏఎన్ఎం, ఆశా మరియు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అర్.డి.టి మలేరియా నిర్ధారణ పరీక్షల కిట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి, కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విరాజిత, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీహరి, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు పురుషోత్తం గీత ఎంపీహెచ్ఇఓ కేఎల్ఎన్ స్వామి గౌస్, సూపర్వైజర్లు ఫయిముద్దీన్, హెల్త్ అసిస్టెంట్లు సత్యనారాయణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠి సుడిగాలి పర్యటన

విశ్వంభర, నల్గొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం (భూమి హక్కుల చట్టం- 2025) పై అవగాహన సదస్సులలో భాగంగా శుక్రవారం నాడు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో పలు చోట్ల భూ భారతి పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిలుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని అన్నారు. ధరణిలో పలు భూ సమస్యల పరిష్కారానికి అవకాశాలు లేవని, అలాంటిది భూ భారతి ద్వారా ఆ సమస్యలన్నింటికీ పరిష్కార మార్గం దొరుకుతుందన్నారు. ఎంతో మంది మేధావులు సంవత్సర కాలం పాటు ఆలోచించి, చర్చించి భూ భారతి చట్టం తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, భూ భారతి చట్టంతో పాటు, కులగణన, ఎస్సీ వర్గీకరణ ఫారెస్ట్ భూములు అండ్ అసైన్డ్ ల్యాండ్స్ సన్న బియ్యం పంపిణీ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వీటి సక్రమ ఆమలుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలను చర్చించి పరిష్కరించేందుకు తామెల్లప్పుడు ముందుంటామన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో పరిష్కారం లేని ఎన్నో సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం దొరుకుతుందన్నారు. ధరణి లో లోని అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని , భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31 వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందని, నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని, రికార్డులు సవరించే అవకాశం, ఆర్ డి ఓ పట్టా ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. రికార్డులను సరి చేసే అవకాశం సైతం భూ భారతిలో ఉందని, రిజిస్ట్రేషన్ సందర్భంగా రైతు మ్యాపులు తయారుచేసి ఇచ్చినట్లయితే వాటిని సైతం స్వీకరించడం జరుగుతుందన్నారు. భూ భారతి చట్టంతో పాటు, నియమ నిబంధనలను ఒకేసారి రూపొందించడం జరిగిందని, ఎన్నో బహుళ ప్రయోజనాలు ఉన్న ఈ చట్టం పోర్టల్ జూన్ 2 నుండి పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుందన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ లు హరిబాబు, జోహార్ లాల్ నాయక్ భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు.
లక్ష్మీపురం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ భూములను టాయించి వారికి భూమి పట్టాలను అందజేసిన అందజేసారు. పట్టాలు పొందిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.. పైలెట్ ప్రాజెక్ట్ కింద లక్ష్మీపురం గ్రామంలోని అర్హులకు ఇల్లు లేని ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూర్ చేస్తామని హామీ ఇచ్చారు.
ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టేబోయేన రామలింగయ్య యాదవ్, బెజ్జం సాయి, గాలం వెంకన్న యాదవ్, కుర్ర నాగు నాయక్, గాజుల శీను, కందుల నరసింహారెడ్డి, బివిఆర్ బ్రదర్స్ మండల ప్రత్యేక అధికారి, కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

28న, ఇనుగుర్తి అంగడి వేలం పాట

జిపి కార్యదర్శి లక్ష్మీకాంత్

విశ్వంభర, ఇనుగుర్తి: మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన జిపి ఆధీనంలో ని ప్రతి బుధవారం నడపబడుతున్న అంగడి వేలంపాట 2025-26 సంవత్సరానికి ఈనెల 28న నిర్వహించనున్నట్లు పంచాయితీ కార్యదర్శి లక్ష్మీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ అంగడి వేలంపాట స్థానిక రైతు వేదికలో ఉదయం 11-0గం. కు నిర్వహిస్తామన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు రూ. 3000లు డిపాజిట్ చెల్లించాలని, గ్రామపంచాయతీలో ఎటువంటి బకాయిలు ఉండవద్దని పేర్కొన్నారు. వేలం లో అంగడిని కైవసం చేసుకున్న వారికి వేలం పాట పాడిన రోజు నుంచి 2026 మార్చి 31 వరకు కాంట్రాక్టు అమలులో ఉంటుందని తెలిపారు.

కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

విశ్వంభర, ఎల్బీనగర్: సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని మార్ఫింగ్ చేసిన లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని గడ్డి అన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఆయన పై ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ లో జరిగిన దారుణమైన ఉగ్రదాడిని నివసిస్తూ బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టి ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేసినట్లు తెలిపారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి కార్పొరేటర్లు, వివిధ డివిజన్ అధ్యక్షుడు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసే విధంగా తీవ్రవాదుల దిష్టిబొమ్మలు మార్ఫింగ్ చేస్తూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్నట్లు చిత్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులను అప్లోడ్ చేయడంతో తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా తరఫున లిఖితపూర్వకంగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది అని తెలిపారు

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

విశ్వంభర, కేసముద్రం: కేసముద్రం మున్సిపాలిటీ పరిధి లో ఉప్పరపల్లి రోడ్డు లో మాజీ ఎంపీటీసి, బీఆర్ ఎస్ టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ అధ్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప ఆలోచన విధానం అని, వీరు నాయక్ ను ప్రశంసించారు. వేసవి కాలం లో వాహనదారులకు, ప్రయాణికులకు ఎంతో మందికి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రంఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధనసరి సర్పంచ్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి ఆత్మ చైర్మన్ నెహ్రూ రెడ్డి, మాజీ సర్పంచ్ సట్ల నర్సయ్య, వినోద్ రాజు టౌన్ మాజీ ఉప సర్పంచ్ భద్రు నాయక్, రాజేష్, రుద్ర శ్రీకాంత్, భీమా వార్డ్ ఆఫీసర్ సింగిని ప్రభాకర్, సంతోష్, జవాన్ సుంచు శ్రవణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ ఇంజన్ క్లినిక్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే సబిత

విశ్వంభర, మీర్ పెట్: మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో "శ్రీకృష్ణ ఇంజన్ క్లినిక్ సెంటర్"ను మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా వారిలో కొందరు వృత్తి పరంగా వివిధ కారణాలతో గాయపడిన ఇద్దరికి రూ. 25,000/- (50,000)రూపాయల చొప్పున ఆర్థికసాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, అనిల్ యాదవ్ , మేకల రవీందర్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సిద్దాల భరత్, జంగయ్య యాదవ్, నరసింహ, అధ్యక్షులు నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంగరగా వైభవంగా విహాన్ హై స్కూల్ వార్షికోత్సవం

విశ్వంభర, హనుమకొండ: హసన్పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని విహాన్ హై స్కూల్ లో అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడు కలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం కరస్పాండెంట్ కొండూరి రామ్మూర్తి గౌడ్ మాట్లాడుతూ మా స్కూల్లో చదివే పిల్లలను మా పిల్లల్లాగా చూసుకుంటూ భవిష్యత్తులో ఉపయోగపడే విధముగా పిల్లలకు చదువుతోపాటు టాప్ ర్యాంకులు వచ్చే విధముగా పాటుపడుతూ ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు అలవర్చుకునే విధముగా. మా స్కూల్ యాజమాన్యం ఎప్పుడు పనిచేస్తుందని అన్నారు. భవిష్యత్తులో భావితరాలకు ఉపయోగపడే విధంగా విద్